APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 & ISO 27001:2005 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రచురణార్థం

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి 180042555333 ఉచిత నెంబరు

## ఏపీఈపీడీసీఎల్‌లో ఘనంగా గణతంత్రదినోత్సవ వేడుకలు

## వినియోగదారులకు ఏపీఈపీడీసీఎల్ గణతంత్ర దినోత్సవ కానుక :సీఎండీ అహ్మద్ నదీమ్

విశాఖపట్నం, జనవరి 26: విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ కాల్ సెంటర్‌కు ఉచితంగానే ఫోన్‌చేయవచ్చును. ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వినియోగదారులకు శుభాకాక్షలతోపాటు సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్ ఈ వరాన్ని ప్రకటించారు. భారత 63 వ గణతంత్ర దినోత్సవేడుకల్లో భాగంగా సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్ గురువారం కార్పొరేట్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సంస్థ విజిలెన్స్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అత్యంత ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంస్థ పరిధిలోని ఐదు జిల్లాల్లో ని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కేంద్రీకృత కాల్ సెంటర్‌ను కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసినట్టు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ కాల్ సెంటర్ నెంబరు 155333 స్థానంలో కొత్తగా 1800 425 55333 నెంబరును ఏర్పాటుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. కొత్తగా ఏర్పాటుచేసిన నెంబరు ఏ ఫోన్ నుంచైనా ఉచితంగానే ఫిర్యాదులు చేయవచ్చునని అన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలకోసం విద్యుత్ సంబందిత సమాచారం కోసం ఈ కాల్ సెంటర్‌కు ఫోన్‌చేసి అన్ని వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.

ఉత్తరాంధ్రా, తూర్పు గోదావరి,పశ్చిమగోదావరిజిల్లాల 49 లక్షల మంది వినియోగదారులకు విద్యుత్ సేవలు అందిస్తున్న ఏపీఈపీడీసీఎల్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సేవలు అందించడంలో ముందుందని ఆయన ప్రకటించారు. విద్యుత్ పంపిణి వ్యవస్థను మెరుగుపర్చి వినియోగదారులకు సేవలు అందించడానికి గత ఏడాది 27 కొత్త సబ్ స్టేషన్లు నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుత సంవత్సరంలో 100 కోట్ల రూపాయలతో 81 కొత్త సబ్ స్టేషన్లకు సంబంధించిన పనులను ప్రారంభించామని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ విద్యుదీకరణ పథకం (ఆర్‌జీజీవీవై) కింద 4 లక్షల 87 వేల నిరుపేద కుంటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పిండం జరిదిందని అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 94 వాతం పైన ప్రగతిని సాధించి ఇప్పటివరకు 1 లక్ష 40 వేల 619 నిరేపేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. 16.94 కోట్లరూపాయలతో సంస్థ పరిధిలోని మారుమూల సుదూర ప్రాంతాల్లోని గిరిజన అవాసాలకు విద్యుత్ సౌకర్యం కల్పించనున్నామని చెప్పారు. సంస్థ పరిధిలోని రైతులకు విద్యుత్ కనెక్షన్లను జారీచేయడంలో ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తిచేస్తున్నామని గత సంవత్సరం 12 వేల 303 సర్వీసులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో 7 వేల 753 సర్వీసులు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ అందిస్తున్న పలు సౌకర్యాలు తెలియడానికి వీలుగా ఆరు లఘు చిత్రాలను విడుదళచేయడం జరిగిందని అన్నారు. వినియోగదారులు విద్యుత్ పొదుపు బల్బులు,పరికరాలను వినియోగించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా 2010-11 సంవత్సరంలో ఉత్తమసేవలు అందిచిన ఆరుగురు ఉద్యోగులకు సీఎండీ ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి.సూర్యణారాయణ, హెచ్.వై.దొర, పి.హరిప్రసాద్ , సీవీఓ బుచ్చిరామి రెడ్డి, సీజీఎంలు వి.కృష్ణ, పి.ఎస్.కుమార్, బి..రమేష్ ప్రసాద్ , ఎం.భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## త్రీవర్ణ గాలిబుడగలను ...శాంతి కపోతాలను ఎగురువేసిన అధికారులు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్, డైరెక్టర్లు గాలిలోకి త్రీవర్ణ గాలిబుడగలను గాలిలోకి ఎగురవేశారు. సంస్థ ప్రగతి పథంలో పయనించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. శాంతి కపోతాలను సీఎండీతో పాటు సంస్థ డైరెక్టర్లు వి.సూర్యనారాయణ, హెచ్.వై.దొర, పి.హరిప్రసాద్ తదితరులు ఎగురవేశారు ఈ సందర్భంగా సంస్థ కార్పొరేట్ కార్యాలంలోని బేబీకేర్ సెంటర్ పిల్లలు వవిధ దేశ నాయకులుల రూపంలో ప్రదర్శిన ప్రదర్శన పలువురి ఆకట్టుకుంది. జాతీయ అవార్డు గ్రహిత , మెజిషియన్ కె.రవిశంకర్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. . విశాఖనగారానికి చెందిన శ్రీ ప్రకాష్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి ప్రదర్శన పలువురిని రంజింపజేసింది. సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్నవారికి సీఎండీ అహ్మద్ నదీమ్ జ్ఞాపికలను అందజేశారు.





1.ఫోటో: ఏపీఈపీడీసీఎల్‌లో గణతంత్రదినోత్సవ వేడుకల్లో పతాకావిష్కరణ చేస్తున్న సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్

2. త్రివర్ణ రంగుల గాలి బెలూన్లను గాలిలోకి విడిచిపెడుతున్న సీఎండీ అహ్మద్ నదీమ్






1.ఫోటో: ఏపీఈపీడీసీఎల్‌లో గణతంత్రదినోత్సవ వేడుకల్లో సందేశం ఇస్తున్న సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్

2. సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్ ప్రసగిస్తుండగా వారి కుటుంబ సభ్యులు






1.ఫోటో: ఏపీఈపీడీసీఎల్‌లో గణతంత్రదినోత్సవ వేడుకల్లో శాంతికోతాలను విడిచిపెడుతున్న సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్, సాంస్కృతిక కార్యక్రమాలు

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media.
Visakhapatnam City,SKLM,VZM,East and
West Godavari Districts.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

.PNo: CCW/APEPDCL/Issued on Date:26-1-12